


www.aakshitha.com

People's voice

అక్షిత

జాతీయ దినపత్రిక

AKSHITHA NATIONAL DAILY

తెలంగాణ దిక్సూచి

బుధవారం | 02 | సెప్టెంబర్ | 2026 | పేజీలు: 08


# మహిళల ఆర్థిక పరిపుష్టికి కృషి

మైనారిటీ మహిళా యోజన పథకం చెక్కుల పంపిణీ

మైనారిటీ మహిళ లబ్ది దారులకు 50 వేల చెక్కుల పంపిణీ

తుర్క కాశి ముస్లిం వర్గ కుల వృత్తికి ఉపయోగపడే జనరేటర్ అందజేత

57 మంది లబ్దిదారులకు టూల్ కిట్ ల పంపిణీ

అన్ని కులాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉంది

రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు




**మేడ్చల్, అక్షిత బ్యూరో:** మైనారిటీ మహిళలు ఆర్థికంగా, సామాజికంగా బలపడడానికి ఇందిరమ్మ మైనారిటీ మహిళా యోజన ద్వారా పొందే ఆర్థిక సహాయం ఎంతగానో దోహద పడుతుందని రాష్ట్ర మంత్రి దుద్దీళ్ళ శ్రీధర్ బాబు అన్నారు. మంగళవారం మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా ..మిగతా 2లో

# మీ అయ్యలాగే నువ్వు చస్తావ్



యువ రైతు గాథ వినేదెవరు...?

పట్టా దారు పాస్ బుక్ కలిగిన అతని స్వంత భూమికి రక్షణ లేదా....?

అతని కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పేవారు లేరా....?

స్వంత భూమిని ఆక్రమణకు గురి చేస్తున్న వ్యక్తులపై చర్యలు లేవా....?

తనను తాను రక్షించుకోవడం కోసం పోలీస్ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసిన భూ బాధితుడు



**నల్గొండ, అక్షిత ప్రత్యేక ప్రతినిధి :** అతను ఓ యువ రైతు. తనకు ఉన్న కొద్దిపాటి భూమిలో వ్యవసాయశీ చేసుకుంటూ తన భార్య, పిల్లలతో పాటు తన తల్లిని పోషించు కుంటున్నాడు. అంతే గాక సమయం దొరికినప్పుడు ఆటో నడుపుకుంటూ బతుకు జీవుడా అంటూ జీవనాన్ని నెట్టుకొస్తుంటాడు. తనకు ఊహ తేలియనప్పుడే అనుమానాస్పద స్థితిలో చనిపోయిన ..మిగతా 2లో

# ప్రతి కుటుంబానికి సంక్షేమ ఫలాలు

1000 రోజుల ప్రజాపాలన విజయోత్సవ వేడుకలు

ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి



**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి:** మిర్యాలగూడ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం రాజీవ్ భవన్ లో మంగళవారం మిర్యాలగూడ శాసన సభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ ఆధ్వర్యంలో ప్రజా ప్రభుత్వం 1000 రోజుల ప్రజా పాలన విజయోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఎమ్మెల్యే బిఎల్ఆర్ కేక్ కట్ చేసి, ప్రజా ప్రభుత్వ 1000 రోజుల పాలన విజయోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ..మిగతా 2లో

# క్రీడలతో ఆహ్లాదం


జిల్లాస్థాయి కబడ్డీ పోటీలలో ప్రథమ స్థానం సాధించిన (కేజీబీవీ నర్సు) క్రీడాకారిణులు

కబడ్డీ పోటీలలో గెలిచి ప్రథమ స్థానంలో నిలిచిన క్రీడాకారిణులకు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా బహుమతుల ప్రదానం

విద్యార్థినులు, పీఈటీ త్రివేణిని అభినందించిన జిల్లా కలెక్టర్

2





ఆచరణాత్మక విద్యతోనే

# సృజనాత్మకత

విద్యార్థులు, ఉపాధ్యాయుల హాజరు వంద శాతం ఉండాలి

పది పరీక్షలకు ఇప్పటి నుంచే సన్నద్ధం కావాలి

పీపీసీఎల్ భూ బాధితుల వివరాలు సమగ్రంగా సేకరించాలి

జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా

**నిర్మల్, అక్షిత ప్రతినిధి:** పుస్తక పరిజ్ఞానంతో పాటు ఆచరణాత్మక విద్యను అందించడం ద్వారా విద్యార్థుల్లో సృజనాత్మకత, ఆత్మవిశ్వాసం ..మిగతా 2లో

www.aakshitha.com People's voice అక్షిత AKSHITHA NATIONAL DAILY



## మహిళల ఆర్థిక పరిపుష్టికి కృషి

మొదటి పేజీ తరువాయి...

కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ఇందిరమ్మ మైనారిటీ మహిళా యోజన పథకం చెక్కులను మంత్రి శ్రీధర్ బాబు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఇందిరమ్మ మైనారిటీ మహిళా యోజన పథకం, స్వయం ఉపాధి, చిన్న వ్యాపార కార్యకలాపాలను ప్రోత్సహించడం ద్వారా మైనారిటీ మహిళలు ఆర్థికంగా స్వతంత్రులుగా ఎదగడానికి ప్రభుత్వం అమలు చేసే ఈ పథకం వారిని ఆర్థికంగా బలోపేతము చేస్తుందన్నారు. ఈ పథకం క్రింద మేడ్చల్ జిల్లా లో 225 మైనారిటీ మహిళ లబ్ధిధారులకు ఒక్కొక్కరికి 50 వేల రూపాయల చెక్కులను అందించడం జరిగిందన్నారు. తుర్క కాశి ముస్లిం వర్గానికి కుల వృత్తి కి ఉపయోగపడే 60 వేలు విలువ చేసే జనరేటర్, టూల్ కిట్ లను 57 మంది లబ్ధిదారులకు పంపిణీ చేశామన్నారు. ప్రజా ప్రభుత్వ పాలన 1000 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా మహిళలకు ఆర్థిక చేయూత అందించడం ఎంతో గర్వంగా ఉంది అని మంత్రి అన్నారు. ప్రజా ప్రభుత్వం ఆరు గ్యారంటీ లను చిత్తశుద్ధి తో అమలు చేస్తూన్నదన్నారు. గృహజ్యోతి క్రింద 200 యూనిట్స్ ఉచిత విద్యుత్, మహాలక్ష్మి పథకం ద్వారా మహిళ లందరికీ ఉచిత బస్సు ప్రయాణం, ఇందిరమ్మ ఇండ్ల పథకం ఇందిరమ్మ టవర్స్ నిర్మించడం జరగుతుందని తెలిపారు. విధ్యాభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం పేద విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయి వసతులతో కూడిన నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రతిష్టాత్మకంగా యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు చేసిందన్నారు. అర్హులైన ప్రతి ఒకరికి నూతన స్మార్ట్ రేషన్ కార్డ్ లను జారీ చేసి అందరికి సన్న బియ్యం అందచేస్తుంది. రైతులు ఆర్థికంగా బలోపేతం కావడానికి చవ్యవసాయ పని ముట్లు, రైతు భరోసా, రైతు భీమా పథకాల అమలులో రాష్ట్రము సింహాబాగంలో నిలిచిందన్నారు. యువతకు ఉపాధి కల్పనలో భాగంగా నైపుణ్యం అభివృద్ధి కేంద్రాలను ఏర్పాటు చేశామని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ పట్నం మహేందర్ రెడ్డి, ఎమ్మెల్యేలు చామకూర మల్లారెడ్డి, అరికేపుడి గాంధీ, హజ్ కమిటీ సభ్యులు మహమ్మద్ ముజుబుద్దీన్, జిల్లా కలెక్టర్ మను చౌదరి, అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ గ్రశీథాలయ ఛైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, మేడ్చల్ మార్కెట్ కమిటీ ఛైర్మన్ బొమ్మలపల్లి నర్సింలు యాదవ్, ఆర్టీఏ మెంబర్ బీమిడి జైపాల్ రెడ్డి, అలియాబాద్, మూడు చింతలపల్లి, ఎల్లంపేట్ మున్సిపాలిటీల ఛైర్మన్ లు శిరీష, జాము రవి, శ్రీదేవి, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి కాంతమ్మ, లబ్దిదారులు పాల్గొన్నారు.

## ప్రతి కుటుంబానికి సంక్షేమ ఫలాలు





మొదటి పేజీ తరువాయి...

ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూ ప్రజల సంక్షేమం, అభివృద్ధి, సామాజిక న్యాయం లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాల ఫలాలు అందేలా ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ప్రజా ప్రభుత్వం 1000 రోజుల పాలనలో రాష్ట్రంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు, రాబోయే రోజుల్లో మిర్యాలగూడ నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు సమిష్టిగా కృషి చేస్తామని బిఎల్ఆర్ తెలిపారు. కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మీ అయ్యలాగే నువ్వు చస్తావ్

మొదటి పేజీ తరువాయి...



తన తండ్రి జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ నిత్యం కష్టపడుతూ సంసారాన్ని నెట్టుకొస్తున్నాడు. ఈ సమయంలోనే తన బలహీనతను ఆసరాగా చేసుకొన్న కొందరు వ్యక్తులు మూలిగే నక్కమీద తాటిపండు పడ్డ చందంగా ఒక్కసారిగా తనకు పట్టాదారు పాస్ బుక్కు కలిగి ఉన్న కొద్దిపాటి వ్యవసాయ భూమిపై కన్నేశారు.అట్టి భూమిని అదును చూసి ఆక్రమించు కోవాలనే దురుద్దేశంతో అతని భూమిలో పంట వేయనీయకుండా అడ్డుపడుతూనే...వేసిన ప్రతి పంటను గత కొన్నేళ్ళుగా ధ్వంసం చేస్తూ అతన్ని భయభ్రాంతుల గురి చేస్తూ వస్తున్నారు. దీనిపై పలుమార్లు స్థానిక పోలీస్ స్టేషన్ లో లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేసినప్పటికీ పోలీసులు ఎటువంటి చర్యలు తీసుకోలేదని ఆ భూ బాధితుడు ఆరోపిస్తున్నాడు. అంతేగాక భూమిని ఆక్రమించడానికి వచ్చిన సదరు వ్యక్తులు తన కుటుంబ సభ్యులతో కలిసి తన వ్యవసాయ భూమిలో తాను ఒంటరిగా పనులు చేసుకుంటున్న క్రమంలో నా వద్దకు వచ్చి నన్ను పలుమారు చంపుతానని, మీ అయ్య ఇట్లా ఎగిరిపడే మధ్యలో అతిగతి తనువు చాలించాడని, నీకు కూడా అదే గతి పడుతుందని, ఇప్పటికైనా ఈ భూమి వదిలి వెళ్లాలని, పోలీసులు అంతా నేను చెప్పినట్టే వింటారని అందుకే నీకు అక్కడ న్యాయం జరగడం లేదని బెదిరింపులకు గురి చేస్తూ మానసికంగా, ఆర్థికంగా నన్ను వేధిస్తున్నట్లు బాధితుడు తన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఇక్కడ న్యాయం లభించదని గ్రహించిన బాధితుడు డీజీపీ, ఐజి తెలంగాణ రేంజ్ - ××, జిల్లా ఎస్పీ నల్లగొండ, డీఎస్పీ నల్లగొండ, సిఐ శాలిగౌరారం, స్థానిక పోలీస్ స్టేషన్ శాలిగౌరారం ఎస్సైలకు ఫిర్యాదు చేసినట్లు విశ్వసనీయ సమాచారం.

ఇదంతా ఎక్కడో మారుమూల గ్రామంలో జరిగిన సంఘటన కాదు. పోరాటాల గడ్డగా పేరొందిన చుట్టుముట్టూ సూర్యాపేట నట్టనడుమ ఉన్న నల్లగొండ జిల్లాలోనే జరిగింది. వివరాల్లోకి వెళితే..మామిడి శ్రీను తండ్రి రాములు ఎస్సీ (మాదిగ) కులానికి చెందిన వ్యక్తి. గ్రామం మాదారం (కలాన్), శాలిగౌరారం మండలం, నల్లగొండ జిల్లా కాగా మా గ్రామం మాదారం రెవెన్యూ పరిధిలోని ఇటుకుల పహాడు రోడ్డు సమీపంలో గల సర్వే నంబర్ 289/1 లో శ్రీనుకి స్వంత పట్టాదారు పాస్ బుక్ కలిగిన 24 గుంటల వ్యవసాయ భూమి ఉంది. ప్రస్తుతం ఆ భూమిలో పత్తి పంటను సాగు చేసుకుంటున్నాడు.ఇట్టి భూమిలో సుమారు మూడు నెలల క్రితం వేసిన పత్తి పంటకు పిండి పెట్టే దశలో అనగా జూలై 12, 2026 న మామిడి తిరుపతయ్య, అతని కుమారుడు మామిడి శ్రావణ్, అతని భార్య మామిడి వీరమ్మ అనే వ్యక్తులు శ్రీను భూమిలో ఎటువంటి అనుమతి లేకుండా అక్రమంగా ప్రవేశించి ఉద్దేశ పూర్వకంగా పత్తి పంటను ధ్వంసం చేశారు.ఈ దురుద్దేశ ఘటనపై అదే రోజు సాయంత్రం స్థానిక శాలిగౌరారం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినప్పటికీ, అప్పటి ఎస్ఐ డి.సైదులు, హెడ్ కానిస్టేబుళ్లు వెంకటేశ్వర్లు, నజీరుద్దీన్ తదితర పోలీసు సిబ్బంది పంటను ధ్వంసం చేసిన వారిపై ఎటువంటి చట్ట పరమైన చర్యలు తీసుకోలేదనీ,దీనిని అలుసుగా తీసుకున్న పైన పేర్కొన్న వ్యక్తులు మరింతగా రెచ్చిపోతూ శ్రీను భూమిని ఆక్రమించు కోవాలనే ఉద్దేశంతో వేసిన పత్తి గింజలు మొలకెత్తి దశలో పత్తి మొక్కలను రెండవసారి ధ్వంసం చేయగా ఆగస్టు 3 , 2026 న మరోసారి స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినట్లు బాధితుడు వెల్లడించాడు.

**మీ అయ్యలాగే నువ్వు చస్తావ్....**

అంతేకాక శ్రీనుని ఉద్దేశించి పలుమార్లు నిన్ను ఎన్ని రోజులకైనా చంపేది చంపేదే అనీ...మీ అయ్య కూడా ఇట్లనే చేసి పోయిండు నువ్వు కూడా అలాగే పోతావు అని స్వయంగా బెదిరింపులకు పాల్పడ్డట్లు శ్రీను చెప్పారు. అంతేకాదు ఈ పోలీసులు కూడా మా వైపే ఉన్నారనీ,ఈ భూమి ఖాళీ చేసి వెళ్లకపోతే నిన్ను,నీ కుటుంబ సభ్యులను చంపుతాం అంటూ భయభ్రాంతులకు గురి చేస్తున్న ట్లు పేర్కొన్నారు.ఇదే విషయాన్ని ప్రస్తుత శాలిగౌరారం ఎస్ఐ పి.బాబు దృష్టికి కూడా తీసుకు వెళ్లినప్పటికీ ఇప్పటి వరకు అతనిపై ఎటువంటి చర్యలు తీసుకోకుండా జాప్యం చేస్తున్నట్లు తన ఫిర్యాదులు పేర్కొన్నారు. అందుకు శ్రీను తనకి,తను కుటుంబ సభ్యులకు ప్రాణహాని ఉందని కోరుతూ పోలీస్ శాఖ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినట్లు మీడియాతో వెల్లడించారు. పై విషయంపై వివరణ కోసం నల్లగొండ డిఎస్పీ శివరాం రెడ్డిని ఫోన్ ద్వారా సంప్రదించగా సమావేశంలో ఉన్నట్లు తెలిసింది. మరి సదరు శాఖాపరమైన ఉన్నతాధికారులు, రెవిన్యూ అధికారులు శ్రీను భూమిని ఎలా రక్షిస్తారో... అతని కుటుంబ సభ్యులకు ఎటువంటి రక్షణ కల్పిస్తారో వారి నుండి స్పందన వచ్చేంత వరకు వేచి చూడక తప్పదు.

# క్రీడలతో ఆహ్లాదం

**జిల్లాస్థాయి కబడ్డీ పోటీలలో ప్రథమ స్థానం సాధించిన (కేజీబీవీ నర్వ) క్రీడాకారిణులు**

**కబడ్డీ పోటీలలో గెలిచి ప్రథమ స్థానంలో నిలిచిన క్రీడాకారిణులకు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా బహుమతుల ప్రదానం**

**విద్యార్థినులు, పీఈటీ త్రివేణిని అభినందించిన జిల్లా కలెక్టర్**

**నారాయణపేట, అక్షిత బ్యూరో:** నారాయణపేట జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ (డబ్ల్యూ డి డ సి డబ్ల్యూ) – జిల్లా మహిళా సాధికారత కేంద్రం (డి హెచ్ఈ డబ్ల్యూ), జిల్లా యువజన డ క్రీడల శాఖ సంయుక్త ఆధ్వర్యంలో 'బేటీ బచావో – బేటీ పడావో' (బీబీబీపీ) పథకం కింద ఇంటర్మీడియట్ మరియు డిగ్రీ కళాశాలల బాలికల కోసం నిర్వహించిన జిల్లా స్థాయి క్రీడా పోటీలలో కేజీబీవీ నర్వ విద్యార్థినులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు.జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన ఈ పోటీలలో కబడ్డీ విభాగంలో కేజీబీవీ నర్వ విద్యార్థినులు అద్భుతమైన ఆటతీరును ప్రదర్శించి జిల్లా స్థాయిలో ప్రథమ (మొదటి) స్థానం కైవసం చేసుకున్నారు. జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా నారాయణపేటలో నిర్వహించిన కార్యక్రమంలో విజేతలకు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ట్రోఫీ,మెడల్స్ మరియు ప్రశంసా పత్రాలు అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ చదువుతో పాటు క్రీడల్లోనూ విద్యార్థినులు రాణించడం అభినందనీయమని పేర్కొన్నారు. జిల్లా స్థాయిలో సత్తా చాటిన విద్యార్థినులను, వారికి ప్రత్యేక శిక్షణ ఇచ్చి ప్రోత్సహించిన ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్ (పి. ఈ.టి) త్రివేణిని కలెక్టర్ గారు ప్రత్యేకంగా ప్రశంసించారు.

**పాఠశాల ప్రత్యేక అధికారి (ఎస్ఓ) ఉపాధ్యాయుల హర్షం**

జిల్లా స్థాయిలో కబడ్డీ ఛాంపియన్‌గా నిలిచి పాఠశాలకు మంచి గుర్తింపు తెచ్చిన విద్యార్థినులను, వారి వెనుక ఉండి నడిపించిన పీఈటీ త్రివేణిని కేజీబీవీ నర్వ ప్రత్యేక అధికారి శిరీష మరియు ఉపాధ్యాయ బృందం ప్రత్యేకంగా అభినందించారు.భవిష్యత్తులో విద్యార్థినులు రాష్ట్ర,జాతీయ స్థాయిలలో కూడా రాణించి పాఠశాలకు,జిల్లాకు మరింత పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని వారు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు,పాఠశాల ఉపాధ్యాయులు,సిబ్బంది మరియు విద్యార్థినులు పాల్గొన్నారు.

## ఆచరణాత్మక విద్యతోనే సృజనాత్మకత

మొదటి పేజీ తరువాయి...

పెంపొందుతాయని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అన్నారు. మంగళవారం తానూరు మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు.

తరగతి గదులు, వసతిగృహం, పరిసరాలను పరిశీలించిన కలెక్టర్, పాఠశాల ఆవరణలో పారిశుద్ధ్య నిర్వహణపై ఆరా తీశారు. పిచ్చిమొక్కలను ఎప్పటికప్పుడు తొలగించి పరిశుభ్రమైన, ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించాలని సిబ్బందిని ఆదేశించారు.


విద్యార్థులు, ఉపాధ్యాయుల హాజరు వంద శాతం ఉండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఇప్పటివరకు పూర్తయిన సిలబస్, మిగిలిన పాఠ్యాంశాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. నిర్దేశిత గడువులోగా సిలబస్ పూర్తి చేసి, పదో తరగతి వార్షిక పరీక్షలకు విద్యార్థులను ఇప్పటి నుంచే ప్రణాళికాబద్ధంగా సిద్ధం చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన అల్పాహారం, భోజనం అందించాలని ఆదేశించారు. పాఠశాలలో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా వెంటనే గుర్తించి పరిష్కరించాలని సిబ్బందికి సూచించారు. పదో తరగతి విద్యార్థినులతో కలెక్టర్ ముఖాముఖిగా మాట్లాడారు. పాఠశాలలో అందుతున్న వసతులు, భోజనం నాణ్యత, చదువులో ఎదురవుతున్న ఇబ్బందులపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం బోర్డు మీద గణిత లెక్కలు రాయించి విద్యార్థినుల సామర్థ్యాన్ని పరిశీలించారు. సరైన సమాధానాలు చెప్పిన విద్యార్థినులను అభినందించి పెన్నులను బహుమతిగా అందించారు. పరీక్షల గురించి ఆందోళన చెందకుండా రోజువారీ చదువుకు ప్రణాళిక రూపొందించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, జిల్లా విద్యాశాఖ అధికారి భోజన్న, తహసీల్దార్ మహేందర్‌నాథ్, ఎంపీడీవో శ్రీధర్, ఏఎంసీ ఛైర్మన్ షిండే ఆనంద్‌రావు పటేల్, మాజీ ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి, సర్పంచ్ ఉష, ఉపసర్పంచ్ నితిన్, సంబంధిత అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# జనసేన పార్టీలో వర్గ పోరు

### "పైసలు ఉంటేనే పదవులు "

### పార్టీ ప్రారంభం నుండి కరీంనగర్ జిల్లాలో అదే తంతు ..!

### క్యాడర్ లేని లీడర్లు అయోమయంలో జన సైనికులు "




**కరీంనగర్ అక్షిత బ్యూరో:** కరీంనగర్ జనసేన పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లో గత ఎన్నికల్లో పోటీ చేసిన స్థానాల్లో గెలుపొందడం ఆ పార్టీ అధినాయకుడు కొణిదల పవన్ కళ్యాణ్ ఉప ముఖ్యమంత్రి కావడం తో జనసేన పార్టీ నాయకుల్లో ,కార్యకర్తల్లో కొత్త ఉస్సహం వచ్చింది .ఇదే అదునుగా భావించిన జనసేన పార్టీ తెలంగాణాలో సైతం నజర్ పెట్టి హైదరాబాద్ లో తెలంగాణ రాష్ట్ర కార్యాలయాన్ని ప్రారంభించి పార్టీ బలోపేతం కోసం తెలంగాణ లో ఫోకస్ పెట్టి ఆయా జిల్లాల్లో పార్టీ ముందుకు వెళుతుంది . తెలంగాలోని పలు గ్రామాల్లో మొన్నటి స్థానిక ఎన్నికల్లో సైతం అభ్యర్థులు జనసేన మద్దతుతో బారి లో నిలిచి పోటీ చేశారు .మున్సిపాల్ ఎన్నికల్లో సైతం కార్పొరేట్ అభ్యర్థులుగ పోటీ చేశారు .ఇదిలా ఉంటె మొదటి నుండి పోరాటాలకు పురిగడ్డ కరీంనగర్ జిల్లాలో మాత్రం జనసేన పార్టీ డీలా పడింది .ఆ పార్టీ అధినాయకుడు ఉమ్మడి కరీంనగర్ జిల్లా కొండగట్టు ఆంజనేయ స్వామి ఆలయం నుండే తన ప్రచారానికి స్వీకారం చుట్టిన సంగతి తెలిసిందే .తాను ప్రచారానికి ఉపయోగించిన వారాహి వాహనం కు సైతం ఇక్కడే పూజలు జరిపించి తన తన వారాహి యాత్ర ప్రారంభించాడు .పార్టీ ప్రారంభం నుండి పవన్ కళ్యాణ్ కు కరీంనగర్ గడ్డ పై ఉత్తేజం ఉండేది పవన్ కళ్యాణ్ సైతం తాను డిప్యూటీ సీఎం కాకముందు అయినప్పటికీ కరీంనగర్ జిల్లా నాకు పునర్జన్మ ఇచ్చింది అంటూ పలు సభల్లో సైతం వాఖ్యానించాడు.అయితే కరీంనగర్ జిల్లాలో మాత్రం జెనసేన పార్టీ ఉనికి ని చాటలేకపోతుంది .మొదటి నుండి పార్టీ కోసం పనిచేసిన వాళ్ళు నేటికీ పార్టీ జండా మోసే జండా కూలీలుగా నే ఉన్నారు ,పరపతి పలుకుబడి పైసలు ఉన్న మాత్రం పార్టీ లో చేరి పదవులు చేజిక్కించుకుంటున్నారు . ఇదిలా ఉంటె ఏళ్ళ తరబడి పార్టీ కోసం పని చేసి స్వంత ఆస్తులు సైతం అమ్ముకున్న నాయకులూ ,కార్యకర్తలు ఉన్నారు .కరీంనగర్ జిల్లాలో జనసేన పార్టీ లో ఎవరికి వారే క్యాడరు లీడర్లు అయోమయంలో జనసైనికులు ఉన్నట్టు బహిరంగంగానే చర్చలు వినిపిస్తున్నాయి . ఇష్టానుసారంగా ఎవరికి వారే సోషల్ మీడియా మాధ్యమాల్లో గ్రూప్ లు పెట్టుకొని బహిరంగంగానే విమర్శించుకున్న సందర్భాలు కూడా ఉన్నాయి ఇటీవల ఒక సీనియర్ నాయకున్ని పక్కన పెట్టి పార్టీ లో కొత్త వారికి అవకాశం కల్పించారు . ఆ నేపథ్యం లోనే కరీంనగర్ పట్టణం లో పార్టీ కార్యాలయం ను ప్రారంభించి స్థానిక ప్రైవేట్ పంక్షన్ హాలో ఆత్మీయ సమావేశం కూడా నిర్వహించి జనసేన ముఖ్య నాయకులను సైతం ఆహ్వానించి తమ ఉనికి చాటాలని చూశారు ,ఆసభ కు ఆశించిన మేర నాయకులూ ,కార్యకర్తలు రాక పోయే సరికి ఒక్కసారిగా వర్గాలు బహిర్గతం అయినట్టు విశ్వాసనియా సమాచారం . ఇటీవల పవన్ కళ్యాణ్ చేతుల మీదుగా పార్టీ కండువా కప్పుకున్న సదరు నాయకులూ స్థానిక నాయకులను ,కార్యకర్తలను కలుపుకు పోకుండా ఒంటెద్దు పోకడలు చేస్తున్నారనే విమర్శనాలు వినబడుతున్నాయి .కొందరు నాయకులైతే ఏకంగా పార్టీకి జిల్లాలో అన్ని నైన్ అనే చందంగా వ్యవహరిస్తున్నడనే వాదనలు వినబడుతున్నాయి . జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పుట్టిన రోజు ను పురస్కరించుకొని జనసేన చోట మోట నాయకులూ ,కార్యకర్తలు వారికి ఇష్టం వచ్చినట్టు జిల్లా నాయకులకు ఆహ్వానం ఇవ్వకుండానే పలు రకాల స్వచ్చంద సేవాకార్యక్రమాలు నిర్వహించడం పట్ల కరీంనగర్ జిల్లాలో జనసేన పార్టీ నాయకుల్లో ఎంత మాత్రం సమన్వయ లోపం ఉందొ ఇట్టే అర్థం అయిపోతుంది .జనసేన ఉనికి జిల్లాలో ఇప్పుడిప్పుడే పురుడోసుకుంటుంటే ఎక్కడి నాయకుల తీరు ను చూస్తే ఇప్పట్లో జనసేన అంతే సంగతులు అన్నట్టు గ తయారైతుంది .ఇటీవల కరీంనగర్ లో జరిగిన జనసేన ఆత్మీయ సమ్మేళనం లో కూడా ఆ పార్టీ రాష్ట్ర నాయకులూ ఆ వేదిక ద్వారా పార్టీ లో ఏమైనా లోటు పాట్లు ఉంటె వెంటనే గ్రహించి పార్టీ అధిష్టానానికి సమాచారాన్ని ఇవ్వాలని అన్నారు .కానీ కరీంనగర్ జిల్లాలో ఎవరికి వారే యమునా తీరే అన్నట్టు గా తయారైంది పార్టీ పరిస్థితి .ఏదేమైనా ఈప్పటికైనా పార్టీ హైమాండ్ జిల్లా నాయకులపై దృష్టి సారించి అనర్హులను పార్టీ పదవీ నుండి తప్పించి అర్హులకు ,పార్టీ బలోపేతం కోసం నిరంతరం నిలబడి ప్రజా సమస్యల పరిష్కారం కోసం పాటుపడే వ్యక్తులకే పదవులు గాని ఇంచార్జులు గాని ఇవ్వాలని ,పార్టీ ఆరంభం నుండి పని చేసిన జనసేన సైనికులను ,కార్యకర్తలను పార్టీ హైకాండ్ గుర్తించాలని పలువురు జనసేన నాయకులూ కార్యకర్తలు,జనసేన వీర మహిళలు కోరుతున్నారు .

# చేయూత పెన్షన్ దరఖాస్తుల గడువు పొడిగింపు

### అర్హులు సద్వినియోగం చేసుకోవాలి...

### చౌటుప్పల్ చైర్ పర్సన్ మోగదాల పావని రమేష్ గౌడ్



**చౌటుప్పల్ /అక్షిత న్యూస్:** తెలంగాణ ప్రభుత్వం చేయూత పెన్షన్ దరఖాస్తుల స్వీకరణ గడువును మరో 15 రోజులు పొడిగిస్తూ, సెప్టెంబర్ 15, 2026 వరకు అవకాశం కల్పించిం దని దీనిని అర్హులందరూ సద్వినియోగం చేసుకోవాలని చౌటుప్పల్ పుర చైర్ పర్సన్ మోగదాల పావని రమేష్ గౌడ్ కోరారు. హైదరాబాద్‌లో కొనసాగుతున్న సర్ ప్రక్రియ మరియు దివ్యాంగుల నుంచి వచ్చిన విజ్ఞప్తుల నేపథ్యంలో మంత్రి సీతక్క ఆదేశాల మేరకు దరఖాస్తుల గడువును పొడిగించినట్లు ప్రభుత్వం నిర్ణయించిందని చైర్ పర్సన్ తెలిపారు. కావున ఇట్టి సదవకాశాన్ని చౌటుప్పల్ పురపాలక సంఘం పరిధిలో ఇప్పటివరకు చేయూత పెన్షన్‌కు దరఖాస్తు చేసుకోని అర్హులైన పట్టణ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని సెప్టెంబర్ 15 లోపు తమ దరఖాస్తులను సమర్పించుకోవాలని కోరారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఈ సమాచారం చేరేలా సంబంధిత అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు సహకరించాలని తెలిపారు.

# తాగునీటి కోసం కాలనీవాసుల అవస్థలు

### ఆరు నెలలుగా సమస్య..

### పట్టించుకోని సర్పంచ్, గ్రామా ధికారులు



**తాండూరు అక్షిత ప్రతినిధి:** అంతారం తాండూరు మండలం అంతారం గ్రామంలోని ఎస్సీ కాలనీ, బోనమ్మ గుడి వెనుక ప్రాంతంలో తాగునీటి సమస్యతో కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గత ఆరు నెలలుగా సరైన తాగునీటి సరఫరా లేకపోవడంతో నిత్యా వసరాలకు నీటి కోసం తీవ్ర అవస్థలు పడుతున్నామని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలో కొంత మందికి తాగునీరు అందుతున్నప్పటికీ, తమ కాలనీకి మాత్రం సక్రమంగా నీటి సరఫరా జరగడం లేదని వారు తెలిపారు.

గతంలో మిషన్ భగీరథ పనుల కోసం తవ్విన గుంతల్లోనే పైపులైన్లు ఉండటంతో తరచూ లీకేజీలు ఏర్పడు తున్నాయని, గ్రామస్తులు పేర్కొన్నారు. నీటి సరఫరా సమయంలో పైపులైన్‌లోకి చెత్తాచెదారం చేరడంతో మురికి నీరు వస్తోందని, దీంతో ఆ నీటిని తాగేందుకు ఉపయోగించ లేక పోతున్నామని, తెలిపారు. ఈ సమస్యను పలుమార్లు సర్పంచ్, గ్రామ కార్యదర్శి దృష్టికి తీసుకెళ్లినా ఇప్పటి వరకు శాశ్వత పరిష్కారం చూపలేదని ఆరోపించారు. మరోవైపు మిషన్ భగీరథ ట్యాంక్ నుంచి రాత్రి సమయంలో పెద్దఎత్తున నీరు వృథాగా పోతు న్నప్పటికీ సంబంధిత అధికారులు పట్టించు కోవడం లేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. ఒకవైపు తాగునీటి కోసం ప్రజలు ఇబ్బందులు పడుతుండగా, మరోవైపు విలువైన మిషన్ భగీరథ నీరు వృథాగా పోవడం పట్ల వారు అసంతృప్తి వ్యక్తం చేశారు. కాలనీవాసుల తాగు నీటి సమస్యపై మండల అధికారులు, మిషన్ భగీరథ అధికారులు వెంటనే స్పందించి పైపులైన్ లీకేజీలను అరికట్టి, కాలనీకి నిరంతరంగా స్వచ్ఛమైన తాగునీరు అందించేలా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

అలాగే నీరు వృథాగా పోతున్న ప్రాంతాలను పరిశీలించి, సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని వారు విజ్ఞప్తి చేశారు.

# బీసీ శ్మశానవాటికలను అభివృద్ధి చేయాలి

### ఐదు రోజుల్లో కార్యాచరణ ప్రకటించాలి

### రూ.2 కోట్ల ప్రత్యేక నిధులు మంజూరు చేయాలి

### బీసీ సంఘం నియోజకవర్గ కన్వీనర్ కందుకూరి రాజ్‌కుమార్ డిమాండ్



**తాండూరు అక్షిత ప్రతినిధి:** తాండూరు పట్టణంలోని బీసీ శ్మశానవాటికల దుస్థితిపై బీసీ సంఘం ప్రతినిధులు ఆవేదన వ్యక్తం చేశారు. తాండూరు నియోజకవర్గ బీసీ సంఘం కన్వీనర్ కందుకూరి రాజ్‌కుమార్ నేతృత్వంలో సంఘం ప్రతినిధులు మంగళవారం పట్టణంలోని బీసీ శ్మశానవాటికలను సందర్శించి అక్కడి పరిస్థితులను పరిశీలించారు. శ్మశాన వాటికల్లో కనీస వసతులు లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వారు పేర్కొన్నారు. శ్మశాన వాటికల అభివృద్ధి కోసం అధికారులకు, ప్రజా ప్రతినిధులకు పలుమార్లు విజ్ఞప్తులు చేసినప్పటికీ ఇప్పటివరకు శాశ్వత పరిష్కారం చూపకపోవడం బాధాకరమన్నారు.

బీసీ శ్మశానవాటికల అభివృద్ధికి ప్రభుత్వం తక్షణమే స్పందించి, ఐదు రోజుల్లోగా స్పష్టమైన కార్యాచరణ ప్రకటించాలని, అలాగే రూ.2 కోట్ల ప్రత్యేక నిధులు మంజూరు చేసి శ్మశానవాటికలను పూర్తి స్థాయిలో అభివృద్ధి చేయాలని, బీసీ సంఘం తరపున డిమాండ్ చేశారు. అవసరమైన మౌలిక వసతులు కల్పించి, ప్రజలకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకో వాలని కోరారు. తమ డిమాండ్లపై ప్రభుత్వం, అధికారులు స్పందించక పోతే బీసీ సంఘం ఆధ్వర్యంలో ప్రజాస్వామ్య పద్ధతిలో పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని, కందుకూరి రాజ్‌కుమార్ హెచ్చరించారు.

## ఖర్గేపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి...

### మండల ఎస్సీ డిపార్ట్మెంట్ అధ్యక్షులు నరేష్..



**లోకేశ్వరం, ఆగస్టు 31 అక్షిత న్యూస్ :** నిర్మల్ జిల్లా లోకేశ్వరం మండలం జాతీయ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ కాంగ్రెస్ నాయకులు లోకేశ్వరం పోలీస్‌స్టేషన్‌లో సోమవారం పిటిషన్ అందజేశారు.ఎస్సీ సెల్ విభాగం రాష్ట్ర చైర్మన్, మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, టీపీసీసీ ఎస్సీ విభాగం వైస్ చైర్మన్ సమతా సుదర్శన్, జిల్లా అధ్యక్షుడు కట్టా శ్యామ్, ముధోల్ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మాజీ ఎమ్మెల్యే నారాయణరావు పటేల్ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఖర్గేపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎస్సీ డిపార్ట్మెంట్ మండల అధ్యక్షుడు నరేష్, ముధోల్ అసెంబ్లీ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు షఫీ, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఆర్. ప్రసాద్,స్వామి తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు...

## ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో వన మహోత్సవం



**అక్షిత న్యూస్ హాలియా 1 సెప్టెంబర్ 2026:** నల్లగొండ జిల్లా నాగార్జునసాగర్ నియోజకవర్గంలోని అనుముల మండల ఆర్యవైశ్య సంఘం మరియు పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో వనమహోత్సవశీ నిర్వహించారు ఈ సందర్భంగా ఆటపాటలతో డ్యాన్సులతో పసందైన విందును ఏర్పాటు చేసి చిన్నారుల ఆటలతో మహిళల కోలాటాల తో యువకులకు కేరింతలతో వన మహోత్సవ కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు అనంతరం నూతనంగా ఎన్నికైన అనుముల మండల ఆర్యవైశ్య సంఘం హాలియా పట్టణ ఆర్యవైశ్య సంఘం అనుముల మండల యువజన సంఘం హాలియా పట్టణ యువజన సంఘం కార్యవర్గం చే ప్రమాణస్వీకారం చేయించారు ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షులు వనమా వెంకటేశ్వర్లు మరియు నల్లగొండ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు తేలుకుంట్ల చంద్రశేఖర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు నూతనంగా ఎన్నుకో బడిన అనుముల ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులుగా పోలా సైదులు ప్రధాన కార్యదర్శిగా కొండూరు గణేష్ కోశాధికారిగా కట్ట మనోహర్ హాలియా పట్టణ ఆర్యవైశ్య సంఘం మహాసభ అధ్యక్షులుగా మంచుకొండ ప్రభాకర్ కార్యదర్శిగా మంచుకొండ శ్రీను కోశాధికారిగా ఆకీ నాగరాజు అనుముల మండలం యువజన సంఘం అధ్యక్షులు గా బచ్చు వెంకన్న కార్యదర్శిగా సముద్రాల అరవింద్ కోశాధికారిగా తేలప్రోలు ఉదయ్ కుమార్ పట్టణ ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షులుగా బచ్చు సతీష్ కార్యదర్శిగా గందే మహేష్ కోశాధికారిగా ఊరే వినోద్ లచే నల్లగొండ జిల్లా అధ్యక్షులు ప్రమాణ స్వీకారం చేయించారు ఈ కార్యక్రమంలో నల్గొండ జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మీ శెట్టి శ్రీనివాస్ కోశాధికారి జై నీ నాలా వెంకటేశ్వర్లు అదనపు ప్రధాన కార్యదర్శి తేలుకుంట్ల జానయ్య రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ కార్యవర్గ సభ్యులు జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు నాంపల్లి భాగ్యలక్ష్మి, గుండా నాగరాజు నల్లగొండ జిల్లా యువజన సంఘం అధ్యక్షులు వజ్రతేజ రైస్ ఇండస్ట్రీస్ మేనేజింగ్ చైర్మన్ చిట్టి ప్రోలు యాదగిరి, అనుముల మండల ఆర్యవైశ్య మహాసభ గౌరవ అధ్యక్షులు వీరమల్ల కృష్ణయ్య, మిట్టపల్లి వాసులు ,చీదల్ల లింగయ్య, గౌరవ సలహాదారులు తేలప్రోలు శేఖర్, పాంపాటి శ్రీను, వెంపటి శ్రీను, పాంపాటి పాండయ్య ,సముద్రాల శీను, కొత్త మాసు శీను ,వీరమల్ల శ్రీను ,ఆర్యవైశ్య సంఘం నాయకులు మహిళలు యువకులు చిన్నారులు పాల్గొన్నారు

# అభివృద్ధి పనులను వేగవంతం చేసి పకడ్బందీగా చేపట్టాలి

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్





**అక్షిత బ్యూరో, మంచిర్యాల :** ప్రభుత్వ పాఠశాలలలో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని బెల్లంపల్లి మండల కేంద్రంలో గల కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్ తో కలిసి సందర్శించి భోజనశాల నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అన్ని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అవసరమైన సకల సదుపాయాలు కల్పించి నాణ్యమైన విద్య అందించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, ఈ క్రమంలో పాఠశాలలో చేపట్టిన భోజనశాల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని తెలిపారు. మెనూ ప్రకారం విద్యార్థులకు సకాలంలో పోషక విలువలతో కూడిన ఆహారాన్ని అందించాలని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. బెల్లంపల్లి మండల కేంద్రంలో చేపట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణ పనులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. మండలంలోని చాకేపల్లి గ్రామంలో మండల తహసిల్దార్ కృష్ణ, సర్వే అధికారులు తో కలిసి రీ సర్వే ప్రక్రియను ప్రారంభించారు. ప్రభుత్వం భూ సమస్యల పరిష్కారం కోసం భూభారతి చట్టంను తీసుకువచ్చి రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరిగిందని , భూ సమస్యల శాశ్వత పరిష్కారంలో భాగంగా రీ-సర్వే కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో 11 నాన్ కడస్టల్ గ్రామాలు, 70 కడస్టల్ గ్రామాలు మొత్తంగా 81 గ్రామాలు రీ -సర్వేకు ఎంపిక కావడం జరిగిందని, తెలంగాణ సర్వే ఒ బౌండరీ చట్టం ప్రకారం రీ -సర్వే నిర్వహించడం జరుగుతుందని, చట్టం గురించి అవగాహన కలిగి ఉండి, క్షేత్రస్థాయిలో అమలు చేయాలని తెలిపారు. గ్రామసభల ద్వారా పట్టదారులకు సమాచారం అందించాలని, మొదట గ్రామసభ నిర్వహించి ప్రజలకు సమాచారం అందించి గ్రామ సరిహద్దును నిర్ణయించాలని, గ్రామ కంఠం, ప్రభుత్వ భూములు, చెరువులు, కుంటలు, అటవీ సంబంధిత భూములను సాధారణ సర్వేయర్, రెవెన్యూ ఇన్స్పెక్టర్, జి.పి.ఓ.ల ఆధ్వర్యంలో గుర్తించాలని తెలిపారు. తదుపరి సర్వే బృందంతో పాటు రెవెన్యూ బృందాలు ఏర్పాటు చేసి సర్వే నిర్వహించడం, సర్వే సమయంలో ఖచ్చితంగా ఫీల్డ్ రిజిస్టర్ నిర్వహించాలని, సంబంధిత జిపిఓలు అందుబాటులో ఉండి వివరాలను రికార్డు చేయడం ద్వారా క్లెయిమ్స్, అభ్యంతరాల పరిష్కరణ సులభతరం అవుతుందని తెలిపారు. భూ వివాదాల పరిష్కారం కోసం చేపట్టిన రీ సర్వే ప్రక్రియను పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు. భూముల రిజిస్ట్రేషన్ సమయంలో తహసిల్దార్ కార్యాలయాలలో సీలింగ్ డిక్లరేషన్‌ను పరిశీలించి, నిబంధనల ప్రకారం రిజిస్ట్రేషన్ ప్రక్రియ చేపట్టాలని సూచించారు. భూభారతి దరఖాస్తులలో భూమి విస్తీర్ణానికి సంబంధించిన వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి, రికార్డులతో సరిపోల్చి చర్యలు చేపట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్ గణేష్ ఉత్సవ సమితికి కొత్త కార్యవర్గం

### గణేష్ ఉత్సవాలకు నూతన కమిటీ సన్నద్ధం



**ఉప్పల్ అక్షిత ప్రతినిధి, సెప్టెంబర్ 1:** రాబోయే గణేష్ ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, ఘనంగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి--ఉప్పల్ శాఖ మంగళవారం నూతన కమిటీని ఏర్పాటు చేసింది. ఉప్పల్ శాఖ కన్వీనర్ ఆకుల రాకేష్ అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశంలో పూర్తి స్థాయి నూతన కమిటీని ప్రకటించారు. భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి మల్కాజ్‌గిరి పార్లమెంట్ అధికార ప్రతినిధి మరినేని ఫణీందర్, ఉప్పల్ నియోజకవర్గ కో-కన్వీనర్ ఎలగోని ప్రకాశ్ గౌడ్, ఉప్పల్ శాఖ సీనియర్ నాయకులు రావుల బాలకృష్ణ గౌడ్, బొంగు రమేష్ గౌడ్, ఉప్పోజు బల్వంత చారి, రెడ్డిగారి దేవేందర్ రెడ్డి సూచనలు, మార్గదర్శకత్వంలో నూతన కమిటీని ఏర్పాటు చేశారు. నూతన కమిటీలో ఉప్పల్ శాఖ కో-కన్వీనర్లుగా బచ్చ శివ కురుమ, ఎర్ర నర్సింగ్, వెంకట్ ముదిరాజ్, కోకా రవి వరుణ్ లను నియమించారు. శాఖ డివిజన్ ఇన్‌చార్జ్‌గా నామ శ్రవణ్ కు బాధ్యతలు అప్పగించారు. అదేవిధంగా ఉత్సవాల నిర్వహణలో వివిధ శాఖలతో సమన్వయం కోసం ప్రత్యేక బాధ్యతలను కేటాయించారు. ఆర్‌టీఏ శాఖ ఇన్‌చార్జ్‌గా జెన్నీ వెంకటేష్, పోలీస్ శాఖ ఇన్‌చార్జ్‌గా నవీన్ గౌడ్, జీహెచ్‌ఎంసీ శాఖ ఇన్‌చార్జ్‌గా రావుల అఖిలేష్, న్యాయ సలహాదారుగా జస్వంత్ రెడ్డి, డివిజన్ కో-కోఆర్డినేటర్‌గా విజయ్ గౌడ్, హెచ్‌ఎండబ్ల్యూఎస్ ఇన్‌చార్జ్‌గా సతీష్ చారి, విద్యుత్ శాఖ ఇన్‌చార్జ్‌గా అంబటి సందీప్, మీడియా ఇన్‌చార్జ్‌గా కొత్తపల్లి శివ, సామాజిక మాధ్యమాల ఇన్‌చార్జ్‌గా వినయ్, కార్యాలయ ఇన్‌చార్జ్‌గా మామిండ్ల యశ్వంత్ లను నియమించారు. ఈ సందర్భంగా ఆకుల రాకేష్ మాట్లాడుతూ ఉప్పల్ నియోజకవర్గ పరిధిలో గణేష్ ఉత్సవాలను ఘనంగా నిర్వహించడంతో పాటు భక్తులు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని శాఖలతో సమన్వయం చేసుకుని ముందుకు సాగుతామని తెలిపారు. గణేష్ విగ్రహాల ప్రతిష్ఠాపన నుంచి నిమజ్జనం వరకు అవసరమైన ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి సారిస్తామని పేర్కొన్నారు. ఉత్సవాల విజయవంతమైన నిర్వహణలో యువతను భాగస్వాములను చేస్తూ, ప్రతి డివిజన్‌లో సమన్వయంతో కార్యక్రమాలను నిర్వహించేందుకు కార్యాచరణ రూపొందించనున్నట్లు తెలిపారు. ప్రజలు, ఉత్సవ నిర్వాహకులు, అధికారులు పరస్పర సహకారంతో పనిచేసి గణేష్ ఉత్సవాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. నూతన కమిటీ ఏర్పాటు కార్యక్రమానికి ఉప్పల్ నియోజకవర్గానికి చెందిన యువత పెద్ద సంఖ్యలో హాజరై కమిటీ సభ్యులకు మద్దతు తెలిపారు. గుండె పునీందర్, అడెపు రమేష్, మట్టె అభిరామ్ రెడ్డి, ఆల్వాల్ బాలు ముదిరాజ్, ఎర్ర వంశీ, కప్ప నవీన్, వినోద్, బోడిగె విజయ్ గౌడ్, సప్పిడి వివేక్, ఈగ వినయ్, అరుణ్, అభిషేక్, నీలం దీపక్ తదితరులు పాల్గొని తమ సూచనలు, అభిప్రాయాలను వెల్లడించారు. నూతన కమిటీ సభ్యులు తమకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తూ ఉప్పల్ శాఖను మరింత బలోపేతం చేసి, రాబోయే గణేష్ ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించేందుకు కృషి చేస్తామని తెలిపారు.

# గణేష్ ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలి



## ఉత్సవ కమిటీ, మండపాల నిర్వాహకులు తగు జాగ్రత్తలు పాటించాలి

## అధికారులతో సమన్వయ సమావేశంలో జిల్లా కలెక్టర్, ఎస్పీ

**గద్వాల అక్షిత న్యూస్:** గణేష్ ఉత్సవాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో విజయవంతం చేసేందుకు వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు.

మంగళవారం కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో ఎస్పీ శ్రీనివాసరావుతో కలిసి వివిధ శాఖల అధికారులతో వినాయక చవితి ఉత్సవాల నిర్వహణలో పాటించాల్సిన జాగ్రత్తలు, నిమజ్జనానికి అవసరమైన ఏర్పాట్లపై కలెక్టర్ సమన్వయ సమావేశం నిర్వహించారు.

డివిజన్, మండల స్థాయిలోనూ ఉత్సవ కమిటీ సభ్యులు, మండపాల నిర్వహకులతో సంబంధిత అధికారులు సమావేశాలు నిర్వహించి దిశా నిర్దేశం చేయాలన్నారు.

మండపాల వద్ద విద్యుత్ ప్రమాదాలు జరగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకున్నట్లు విద్యుత్ శాఖ అధికారులతో నిర్వాహకులు సేఫ్టీ సర్టిఫికేషన్ తీసుకునేలా చూడాలన్నారు. వినాయక విగ్రహాలను నిమజ్జనానికి తరలించే సమయంలోనూ కిందకు వేలాడుతున్న విద్యుత్ తీగలు లేకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

ముఖ్యంగా జిల్లా కేంద్రంలోని కృష్ణవేణి చౌరస్తా నుంచి నది అగ్రహారం వెళ్లే దారిలో అప్రమత్తంగా ఉండాలన్నారు. జిల్లాలో బీచుపల్లి, నది అగ్రహారంలోనీ కృష్ణానది వద్ద పెద్ద సంఖ్యలో నిమజ్జనం చేయనున్న నేపథ్యంలో అక్కడ ముఖ్యమైన రోజుల్లో క్రేన్సుతోపాటు గజ ఈతగాళ్లను సిద్ధంగా ఉంచాలన్నారు. లైటింగ్, భారీ కేడ్స్ కూడా అవసరమని, ప్రధాన రహదారుల్లో గతుకులు లేకుండా మరమ్మత్తులు చేయించాలని ఆర్ అండ్ బి అధికారులను ఆదేశించారు.

నిమజ్జనం రోజుల్లో నిర్దేశిత సమయాల్లో మద్యం దుకాణాలను మూసివేయడం అవసరమని, ఎలాంటి గొడవలకు ఆస్కారం లేకుండా పోలీస్ శాఖ అధికారులు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేయాలన్నారు.

వినాయక మండపాల వద్ద రాత్రి 10 గంటల తర్వాత మైక్ శబ్దాలు ఉండరాదని, ముఖ్యంగా ఆసుపత్రులు, విద్యాసంస్థల సమీపంలో డీజే సౌండ్స్ లేకుండా చూడాలన్నారు. శానిటేషన్, తాగునీరు, అత్యవసర వైద్య సదుపాయాలు, తదితర అన్ని విషయాల్లో సంబంధిత అధికారులు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసి జిల్లాలో వినాయక ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించుకునేలా పనిచేయాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

ఎస్పీ శ్రీనివాసరావు మాట్లాడుతూ.... గణేష్ ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించేందుకు పోలీస్ శాఖ తరపున అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని, సంబంధిత శాఖల అధికారులను సమన్వయం చేసుకుంటూ పనిచేస్తామన్నారు. బీచుపల్లిలోని కృష్ణా నది వద్ద నిమజ్జనం చేసేందుకు జిల్లా నుంచే కాకుండా వనపర్తి, కర్నూల్, మహబూబ్ నగర్ వంటి దూర ప్రాంతాల నుంచి కూడా విగ్రహాలు తీసుకొస్తుంటారని, అక్కడ అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయడం జరుగుతుందన్నారు. జిల్లా పరిధిలోని జాతీయ రహదారిపై పలుచోట్ల రోడ్డు పనులు జరుగుతుండడంతో ఎలాంటి ప్రమాదాలు జరగకుండా సూచిక, హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను కోరారు. ఆయా శాఖల అధికారులతో వాట్సప్ గ్రూపుల సహాయంతో వివిధ ప్రాంతాల్లోని వినాయక ఉత్సవాల పరిస్థితులపై సమీక్షించేలా చూస్తామన్నారు. అత్యవసర పరిస్థితుల్లో ప్రజలకు అందుబాటులో ఉండేందుకు ప్రత్యేకంగా కంట్రోల్ రూమ్ లను, హెల్ప్ లైన్లను ఏర్పాటు చేయనున్నట్లు ఈ సందర్భంగా ఎస్పీ పేర్కొన్నారు.

ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు మధుమోహన్, నర్సింగరావు, ఆర్డీవో శ్రీనివాసరావు, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వంద శాతం ఉత్పత్తి లక్ష్యంతో మందమర్రి ఏరియా ముందడుగు

## కార్మిక సంక్షేమంతో పాటు ఉత్పత్తిపై ప్రత్యేక దృష్టి

## రామకృష్ణాపురం ఓపెన్‌కాస్ట్‌కు తుది దశలో అటవీ అనుమతులు



**మందమర్రి, అక్షిత ప్రతినిధి:** మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఏరియా జనరల్ మేనేజర్ ఎన్. రాధాకృష్ణ ఆగస్టు--2026 మాసానికి సంబంధించిన ఉత్పత్తి, ఉత్పాదకత, కార్మిక సంక్షేమ కార్యక్రమాల వివరాలను వెల్లడించారు. గడిచిన ఆగస్టు మాసంలో మందమర్రి ఏరియా బొగ్గు ఉత్పత్తిలో 105 శాతం, ఓవర్‌బర్డెన్ తొలగింపులో 102 శాతం లక్ష్యాలను సాధించినట్లు తెలిపారు. కేకే ఓసీపీ ముంపు ప్రాంతమైన దుబ్బగూడం వాసులకు సింగరేణి పునరావాస కాలనీలో రెండు గుంటల స్థలాన్ని యాజమాన్యం కేటాయించిందన్నారు. ఈ కాలనీలో ఇటీవల తొలి నూతన గృహప్రవేశం జరిగిందని, అక్కడ జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించినట్లు తెలిపారు. కొద్ది రోజుల్లో ఆ ప్రాంతంలో కొత్త కాలనీ రూపుదిద్దుకోనున్నట్లు పేర్కొన్నారు.

అంతర్గత గనుల్లో ఉద్యోగుల గైర్హాజరు కారణంగా ఉత్పత్తికి ఎలాంటి విఘాతం కలగకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ సమస్యను అధిగమించేందుకు యూనియన్ నాయకులతో సమన్వయంగా ముందుకు సాగుతున్నట్లు చెప్పారు. ఎప్పటి నుంచో ఎదురుచూస్తున్న రామకృష్ణాపురం ఓపెన్‌కాస్ట్ ప్రాజెక్టుకు సంబంధించిన అటవీశాఖ అనుమతులు తుది దశలో ఉన్నట్లు వెల్లడించారు. ఉద్యోగులు, అధికారుల సహాయ సహకారాలతో అంతర్గత గనుల్లో వంద శాతం ఉత్పత్తి లక్ష్యాన్ని సాధించేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరూ రక్షణ, నాణ్యతకు ప్రాధాన్యమిస్తూ ఉత్పత్తి పెంపునకు కృషి చేయాలని సూచించారు. ప్రతి నెలా సంక్షేమ అధికారులు, పర్సనల్ అధికారులతో సమీక్షా సమావేశాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సింగరేణి ఉద్యోగులకు సీ.ఎం.పి.ఎఫ్., పెన్షన్ సేవలను ఎలాంటి జాప్యం లేకుండా పారదర్శకంగా అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు పేర్కొన్నారు.

కొత్తగా పెన్షన్ క్లెయిమ్‌లను అత్యంత వేగంగా పరిష్కరించేందుకు 'ప్రయాస్' విధానాన్ని అమలు చేస్తున్నట్లు తెలిపారు. కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ ఆదేశాల మేరకు క్లెయిమ్‌లను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ పెండింగ్ లేకుండా చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. గనుల్లో క్యాంటీన్‌తో పాటు పలు కార్మిక సంక్షేమ అంశాలకు సంబంధించిన సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఏరియా డీజీఎం పర్సనల్ సిహెచ్ అశోక్, డీజీఎం(ఐ.ఈ.డి)కిరణ్ కుమార్, సీనియర్ పర్సనల్ అధికారి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# తాగునీటి కోసం తండావాసుల ఆందోళన

## 15 రోజులుగా నీటి సరఫరా బంద్.. సర్పంచ్ తీరుపై గ్రామస్తుల ఆగ్రహం



**తాండూరు అక్షిత ప్రతినిధి:** పెద్దేముల్ తాగునీటి సమస్యను పరిష్క రించాలని, డిమాండ్ చేస్తూ వికారాబాద్ జిల్లా పెద్దేముల్ మండలంలోని కందనెల్లి తండా ప్రజలు మంగళవారం రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. గత 15 రోజులుగా తండాకు తాగు నీటి సరఫరా లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు.

నీటి సమస్యను పలుమార్లు సర్పంచ్ ఆనంద్ దృష్టికి తీసుకెళ్లినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోలేదని తండావాసులు ఆరో పించారు. దీంతో ఆగ్రహించిన ప్రజలు రోడ్డుపై బైఠాయించి 'సర్పంచ్ డౌన్ డౌన్' అంటూ నినాదాలు చేశారు. వారి నిరసనతో కొంతసేపు రాకపోకలకు అంతరాయం ఏర్ప డింది. తాగునీటి కోసం నిత్యం ఇబ్బందులు పడుతున్నా మని, అధికారులు వెంటనే స్పందించి సమస్యను పరిష్కరించాలని, తండా వాసులు కోరారు. అలాగే ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకుని తండాలో నీటి సరఫరాను పున రుద్ధరించేలా చర్యలు చేపట్టాలని, వారు విజ్ఞప్తి చేశారు.

# చేయూత పెన్షన్ దరఖాస్తుల గడువు పొడిగింపు

## అర్హులు సద్వినియోగం చేసుకోవాలి



**ఇటిక్యాల, గద్వాల అక్షిత న్యూస్:** తెలంగాణ ప్రభుత్వం చేయూత పెన్షన్ దరఖాస్తుల స్వీకరణ గడువును మరో 15 రోజులు పొడిగిస్తూ, సెప్టెంబర్ 15. 2026 వరకు అవకాశం కల్పించిందని దీనిని అర్హులందరూ సద్వినియోగం చేసుకోవాలని జర్నలిస్ట్ ఎద్దుల దేవేందర్ రెడ్డి తెలియజేశారు.

హైదరాబాద్‌లో కొనసాగుతున్న సర్ ప్రక్రియ మరియు దివ్యాంగుల నుంచి వచ్చిన విజ్ఞప్తుల నేపథ్యంలో మంత్రి సీతక్క(ధనసరి అనసూయ) ఆదేశాల మేరకు దరఖాస్తుల గడువును పొడిగించినట్లు ప్రభుత్వం నిర్ణయించిందని దేవేందర్ రెడ్డి తెలిపారు.

కావున ఇట్టి సదవకాశాన్ని జోగులాంబ గద్వాల జిల్లా పరిధిలో ఇప్పటివరకు చేయూత పెన్షన్‌కు దరఖాస్తు చేసుకోని అర్హులైన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని సెప్టెంబర్ 15 లోపు తమ దరఖాస్తులను సమర్పించుకోవాలని కోరారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఈ సమాచారం చేరేలా సంబంధిత అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు సహకరించాలని దేవేందర్ రెడ్డి తెలిపారు.

www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY
జాతీయ దినపత్రిక



## ప్రజలకు మెరుగైన వసతుల కలపనే లక్ష్యం

**ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**



**ఉప్పల్ అక్షిత ప్రతినిధి సెప్టెంబర్ 1:** డివిజన్ పరిధిలో ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే లక్ష్యంగా అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తెలిపారు. మంగళవారం పూర్వ మల్లాపూర్ డివిజన్ పరిధిలోని బ్రహ్మపురి కాలనీలో రూ.20 లక్షల వ్యయంతో చేపట్టనున్న భూగర్భ డ్రైనేజీ పనులకు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, మాజీ కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భూగర్భ డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచడం ద్వారా కాలనీవాసులు ఎదుర్కొంటున్న మురుగు సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని అన్నారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులకు ప్రాధాన్యత ఇస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు మాదా శంకర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి నరేందర్ రెడ్డి, యాకుబ్ పాషా, శ్రీనివాస్ గౌడ్, రాజారెడ్డి, బిక్షపతి, రవికాంత్, బేతాళ మల్లేశ్, నరసింహారెడ్డి, కొండల్ రెడ్డి, బేతాళ రవి, నాగరాజు, బాలాజీ, అశు, స్థానిక నాయకులు తండా వాసుగౌడ్, రాపోలు సతీష్, కుంటి కృష్ణ, ధర్మారెడ్డి, తిగుళ్ల శ్రీనివాస్, పద్మారెడ్డి, కృష్ణ యాదవ్, దయాకర్ రెడ్డి, ఉస్మాన్, ప్రభాకర్ రెడ్డి, కృష్ణగౌడ్, కటంగౌడ్, రమేష్, రఘు తదితరులు పాల్గొన్నారు.

## విశ్వకర్మ సహకార పరపతి సంఘం ఎన్నికలు

**నూతన కార్యవర్గం-లెక్కల పరిశీలన**



**కాశీబుగ్గ , అక్షిత న్యూస్ :** కాశీబుగ్గలోని 19 వ డివిజన్ వివేకానంద కాలనీ విశ్వకర్మ సహకార పరపతి సంఘం సర్వసభ్య సమావేశం మాలోజు శ్రీనివాస్ అధ్యక్షతన జరిగింది. కార్యదర్శి నివేదిక చదివి లెక్కలు పూర్తిగా వివరించి, వివరించడం జరిగినది. సభ్యులందరూ కూడా ఏకగ్రీవంగా ఆమోదించడం జరిగినది. ఆ తర్వాత నూతన కార్యవర్గానికి ఎన్నికలు జరిగాయి. ఎన్నికైన నూతన కార్యవర్గానికి గౌరవ అధ్యక్షులుగా మారోజు శ్రీనివాస్, అధ్యక్షులుగా పోలోజు శంకరయ్య చారి, ఉపాధ్యక్షులుగా బాలోజు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా సిద్దూ వీరబ్రహ్మం, సహాయ కార్యదర్శిగా సలేంద్ర జక్కన్న చారి, కోశాధికారిగా సొల్లేటి రాఘవాచారి, సహాయ కోశాధికారి కర్ర కంటి శ్రీనివాస్ ,ఆర్గనైజర్ గా ఉప్పునూతల అమరేంద్ర చారి, గౌరవ సలహా సభ్యులుగా ఉప్పునూతల పుల్లాచారి, శ్రీ పెల్లి రమేష్ , సలేంద్ర బిక్షపతి, రాంపల్లి శ్రీనివాసాచారి , సలేంద్ర రవి లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది. ఈ కమిటీ రెండు సంవత్సరాలు అధికారంలో ఉంటుందని తెలపడం జరిగినది. ఈ కార్యక్రమంలో విశ్వకర్మ ఆకార పరపతి సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు మారడోలు సదానంద చారి ఉప్పునూతల పుల్లాచారి , శ్రీ,పెల్లి రమేష్, సలేంద్ర బిక్షపతి ,పోలోజు రవీంద్ర చారి , సలేంద్ర రవి, కర్ర కంటి శ్రీనివాస్ ఓయూ , ఎగ్గోజు రవీంద్ర చారి, పలువురు విశ్వబ్రాహ్మణ పెద్దలు పాల్గొన్నారు

# మహబూబ్‌నగర్ సమగ్ర అభివృద్ధే లక్ష్యం

**603 కోట్లతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ నిర్మాణపు పనులు**

**9 డివిజన్లలో యూజీడీ పనులకు నేడు భూమిపూజ**

**మూడేళ్లలో నగరమంతా అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పూర్తి చేస్తాం**

**ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి**



**మహబూబ్ నగర్,అక్షిత ప్రతినిధి:** మహబూబ్ నగర్ నగర ప్రజలు ఎన్నో సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న డ్రైనేజీ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపడంతో పాటు, భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా మహబూబ్‌నగర్‌ను సమగ్రంగా అభివృద్ధి చేయడమే తమ లక్ష్యమని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, మహబూబ్‌నగర్‌కు చారిత్రక ప్రాధాన్యత ఉందని, మున్సిపాలిటీగా ఏర్పడి 75 సంవత్సరాలు పూర్తిచేసుకున్న నగరం 2026లో మహబూబ్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్‌గా రూపాంతరం చెందిందని తెలిపారు. నగరం అభివృద్ధి పథంలో మరింత ముందుకు సాగాలంటే కీలకమైన మౌలిక వసతులను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందన్నారు. మహబూబ్‌నగర్ నగరంలో యూజీడీ వ్యవస్థ ఏర్పాటుకు ఈ ఏడాది 603 కోట్లు మంజూరయ్యాయని, ముందుగా నగరంలోని తొమ్మిది డివిజన్లలో పనులకు నేడు భూమిపూజ నిర్వహించనున్నట్లు తెలిపారు. అలాగే విడతల వారీగా నగరంలోని అన్ని ప్రాంతాల్లో యూజీడీ నిర్మాణ పనులు చేపడతామని, రాబోయే మూడు సంవత్సరాల్లో నగరమంతా యూజీడీ వ్యవస్థను పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకురావడమే తమ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. మురుగునీటిని శుద్ధి చేయకుండా బయటకు విడుదల చేయకూడదని, ఇందుకోసం మురుగునీటి శుద్ధి కేంద్రాలు (ఎస్టీపీలు) ఏర్పాటు చేసేందుకు ప్రణాళిక రూపొందిస్తున్నామని చెప్పారు. మురుగునీటిని పూర్తిస్థాయిలో శుద్ధి చేసి పర్యావరణ పరిరక్షణకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ముఖ్యమంత్రి ఆశీస్సులతో మహబూబ్‌నగర్ నగరానికి అవసరమైన తాగునీటి సరఫరా, వాటర్ రిజర్వాయర్ల నిర్మాణం తదితర ప్రాజెక్టులకు ప్రాధాన్యత ఇస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకుని ప్రస్తుతం ఉన్న 20 మిలియన్ లీటర్ల సామర్థ్యానికి అదనంగా 18 మిలియన్ లీటర్ల సామర్థ్యాన్ని పెంచుతూ 14 రిజర్వాయర్ల నిర్మాణానికి అనుమతి లభించిందని, ఇప్పటికే 11 రిజర్వాయర్లకు శంకుస్థాపన పూర్తయిందని వెల్లడించారు. నగరానికి అవసరమైన వాటర్ రిజర్వాయర్‌ను మంజూరు చేయడంతో పాటు నీటి సరఫరా వ్యవస్థను మరింత బలోపేతం చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అలాగే మొదటి ఫేస్ లో 200 కోట్లతో ఐఐటీ కళాశాల నిర్మాణపు పనులకు శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. మరియు ముడా నిధులతో 1.50 కోట్లతో ట్యాంక్‌బండ్ సుందరీకరణ పనులు వేగంగా కొనసాగుతున్నాయని చెప్పారు. నగరాలు కేవలం వాటర్ సప్లై స్కీమ్‌లు, యూజీడీ, పార్కులు, భవనాల నిర్మాణంతో మాత్రమే అభివృద్ధి చెందవని, అక్కడ నివసించే ప్రజలే నిర్మిస్తారని పేర్కొన్నారు. మౌలిక వసతులతో పాటు ప్రజల ఆలోచనలు, ఆకాంక్షలకు అనుగుణంగా పరిపాలన చేయడం కూడా అంతే ముఖ్యమన్నారు. ప్రస్తుత అవసరాలతో పాటు భవిష్యత్ తరాల అవసరాలను దృష్టిలో పెట్టుకుని అభివృద్ధి కార్యక్రమాలను రూపొందించాల్సిన అవసరం ఉందన్నారు. పిల్లల విద్య, ఆరోగ్యం, క్రీడలు, నైపుణ్యాభివృద్ధి, వంటి ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించే కార్యక్రమాలకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. మహబూబ్‌నగర్ ప్రజల సహకారం, సూచనలు, ఆశీస్సులతో అభివృద్ధి యజ్ఞాన్ని విజయవంతంగా కొనసాగిస్తామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఎన్నికల్లో తనపై నమ్మకం ఉంచి మంచి మెజారిటీతో గెలిపించిన మహబూబ్‌నగర్ ప్రజలకు ఎల్లప్పుడూ సేవ చేస్తానని, వారి నమ్మకాన్ని నిలబెట్టుకునేలా పనిచేస్తానని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో నగర మేయర్ శ్రీమతి గుమ్మాల మమత శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ మారేపల్లి సురేందర్ రెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహారెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వినోద్ కుమార్, సిరాజ్ ఖాద్రీ, సిజె బెనహర్, హన్వాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వి. మహేందర్, కార్పొరేటర్లు ప్రవీణ్ కుమార్, రమేష్ రెడ్డి, నాయకులు మైత్రి యాదయ్య, మున్నూరు రవి, యాదిరెడ్డి, అబ్దుల్ హక్, గోవింద్ యాదవ్, దాసరి రఘు తదితరులు పాల్గొన్నారు.

# దళితుల భూమి అక్రమంగా దోచుకున్న దగారెడ్డి(మేఘారెడ్డి)ఎమ్మెల్యే

**ఎమ్మెల్యేపై ఎస్సీ,ఎస్టీ కేసు నమోదు చేయాలి**

**నిరంజన్ రెడ్డి మీద మూడేండ్లుగా నిరాధార ఆరోపణలు చేసిన ఎమ్మెల్యే బహిరంగ క్షేమాపణ చెప్పాలి**

**ఎమ్మెల్యేపై చర్యలకై ఎస్.పికి వినతిపత్రం సమర్పించిన నాయకులు**

**అఫిడవిట్ లో తప్పుడు సమాచారం ఇచ్చిన ఎమ్మెల్యే తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్**




**వనపర్తి అక్షిత ప్రతినిధి :** దళితుల భూమి అక్రమంగా దోచుకున్న దగారెడ్డి(మేఘారెడ్డి)ఎమ్మెల్యే అని, ఎమ్మెల్యేపై ఎస్సీ,ఎస్టీ కేసు నమోదు చేయాలని మాజీ ఎం.పి.పి కృష్ణానాయక్, ప్రధాన కార్యదర్శి గంధం.పరంజ్యోతి డిమాండ్ చేశారు. మంగళవారం బిఆరెస్ జిల్లా పార్టీ కార్యాలయంలో బిఆరెస్ నాయకులతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే మేఘారెడ్డి ఎన్నికలలో అభివృద్ధి ప్రదాత నిరంజన్ రెడ్డిపై లేనిపోని దుష్ప్రచారాలు చేసి గెలిచి నేటికి ఆరోపణలు రుజువు చేయలేకపోవడం వల్ల వెంటనే ముక్కునేలకు రాసి బహిరంగ క్షేమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. దళితుల లావణ్ణి పట్టాను అధికారుల సహకారంతో భాజపా పట్టగా చేసుకొన్న దళిత ద్రోహి మేఘారెడ్డి, దళితులకు ప్రభుత్వాలు అసైన్డ భూములకు లావణ్ణి పట్టా ఇచ్చి క్రయవిక్రయాలు జరపరాదని నిబంధన పెట్టిందని, రాజ్యాంగంలో పీఓటి క్రింద నిషేధం ఉంటదని అన్నారు. ఎమ్మెల్యే అధికారాన్ని అడ్డుపెట్టుకొని అధికారులపై ఒత్తిడి తెచ్చి 0.39గుంటల నిషేధిత భూమి పట్టా చేయించుకోవడం రాజ్యాంగ ఉల్లంఘన చేసిందని చెప్పారు. ఎమ్మెల్యే మేఘారెడ్డి వెలుటూరు శివారులో(నేషనల్ హైవే)కు దగ్గరలో సర్వే. నం.517/ఎ 2లో 0.39గుంటలు రిజిస్ట్రేషన్ చేయించుకొని రెవెన్యూ రికార్డులలో పట్టా మార్పిడి చేయించుకున్నాడని చెప్పారు. ఇది సెక్షన్ 3 ఎస్సీ,ఎస్టీ యాక్టు ప్రకారం నేరం, సహకరించిన అధికారులు సబ్ రిజిస్ట్రార్,తహసీల్దార్ కూడా శిక్షార్హులు అవుతారని తెలిపారు. ఎన్నికల అఫిడవిట్ లో ఇట్టి భూమిని "పట్టా"గా చూపెట్టడం కూడా ఎన్నికల నియమావళి ఉల్లంఘన కిందకు వస్తుందని తెలిపారు. లావణ్ణి పట్టాను పట్టాగా చూపెట్టి నేరం చేశాడని, అదేవిధంగా దోడగుంటపల్లి,అంకూరు నడుమ సోలార్ ప్లాంట్ కోసం ప్రథమేష్ సోలార్ ఫార్మ్ కు ఎమ్మెల్యే దళారిగా వ్యవహరించి ఎస్సీల లావణ్ణి పట్టాభూమి 5ఎకరాల 10గుంటల భూమి ధారాదత్తం చేయించి భారీగా కమిషన్లు పొందారు. ప్రథమేష్ సోలార్ ఫార్మ్ కు సర్వే నం.548/ఆ2, 548/ఇ4, 548/ఇ5, 548/ఇ3,548/ఇ2, 548/ఇ1 కు చెందిన 5ఎకరాల 10గుంటలు లావణ్ణి పట్టాభూమి రిజిస్ట్రేషన్ చేయించారు. సర్వే చేస్తే నిజాలు బయటకు వస్తాయని అన్నారు.

ఈ కార్యక్రమం లో రాజశేఖర్,దొడ్డ.రాములు, జాత్య నాయక్ చంద్రశేఖర్ నాయక్,ఎద్దుల. సాయి కుమార్, వసంత్,జూడం. వెంకటేష్,పీర్యా నాయక్ ,నారాయణ నాయక్,కవితా నాయక్,సర్పంచులు శోభా, రాజమ్మ,గోవిందు నాయక్,శాంతయ్య, శాంతన్నా, దేవకుమార్,చైతన్య నాయక్,మాజీ ప్రజా ప్రతినిధులు,నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# యశోదలో అత్యాధునిక రోబోటిక్ జాయింట్ రీప్లేస్‌మెంట్ చికిత్సలు....!

### 5,000కు పైగా జాయింట్ రీప్లేస్‌మెంట్ సర్జరీలు చేసిన డాక్టర్ లోకేష్ కుమార్ గుప్తా....




**నిజామాబాదు, అక్షిత ప్రతినిధి:** కీళ్ల సమస్యలు, మోకాలు మరియు తుంటి సంబంధిత వ్యాధులతో బాధపడుతున్న వారికి ఆధునిక వైద్య సేవలను అందుబాటులోకి తీసుకువచ్చేందుకు యశోద హాస్పిటల్స్, సోమాజిగూడలో అత్యాధునిక రోబోటిక్-అసిస్టెడ్ జాయింట్ రీప్లేస్‌మెంట్ సర్జరీలు అందుబాటులోకి వచ్చాయి.

యశోద హాస్పిటల్స్ సోమాజిగూడలో సీనియర్ కన్సల్టెంట్ ఆర్థోపెడిక్, రోబోటిక్ జాయింట్ రీప్లేస్‌మెంట్ సర్జన్‌గా సేవలందిస్తున్న డాక్టర్ లోకేష్ కుమార్ గుప్తా ఆధ్వర్యంలో ఈ అధునాతన చికిత్సలు అందిస్తున్నారు. ఆర్థోపెడిక్స్ విభాగంలో 14 ఏళ్లకు పైగా అనుభవం ఉన్న ఆయన రోబోటిక్ జాయింట్ రీప్లేస్‌మెంట్, కాంప్లెక్స్ ట్రామా, కీహోల్ సర్జరీలు, లిగమెంట్ గాయాల చికిత్సలో ప్రత్యేక నైపుణ్యం కలిగి ఉన్నారు.

డాక్టర్ లోకేష్ ఇప్పటివరకు 5,000కు పైగా జాయింట్ రీప్లేస్‌మెంట్ సర్జరీలు, అందులో 1,000కు పైగా రోబోటిక్-అసిస్టెడ్ జాయింట్ రీప్లేస్‌మెంట్ సర్జరీలు నిర్వహించినట్లు తెలిపారు. ప్రతి రోగి శరీర నిర్మాణం, సమస్య తీవ్రతకు అనుగుణంగా పర్సనలైజ్డ్ ట్రీట్‌మెంట్ ప్లానింగ్, అధునాతన సర్జికల్ టెక్నిక్స్‌ను ఉపయోగించడం ఆయన ప్రత్యేకతగా పేర్కొన్నారు.

**సింగపూర్‌లో ప్రత్యేక శిక్షణ**

రోబోటిక్ జాయింట్ రీప్లేస్‌మెంట్‌లో తన నైపుణ్యాన్ని మరింత మెరుగుపరుచుకునేందుకు డాక్టర్ లోకేష్ సింగపూర్‌లో ప్రత్యేక ఫెలోషిప్ పూర్తి చేశారు. అక్కడ లేటెస్ట్ రోబోటిక్-అసిస్టెడ్ సర్జికల్ పద్ధతులపై ఉన్నత స్థాయి శిక్షణ పొందారు.

రోబోటిక్ టెక్నాలజీ ద్వారా శస్త్రచికిత్సను ముందుగానే అత్యంత కచ్చితత్వంతో ప్లాన్ చేసుకోవడంతో పాటు, ఇంప్లాంట్‌ను సరైన స్థానంలో అమర్చేందుకు వైద్యులకు సహకారం లభిస్తుందని తెలిపారు. అయితే సాంకేతికత ఒక్కటే విజయానికి కారణం కాదని, వైద్యుడి క్లినికల్ నైపుణ్యం, రోగిని సమగ్రంగా పరీక్షించడం, సరైన రోగికి సరైన చికిత్సా విధానాన్ని ఎంచుకోవడం అత్యంత ముఖ్యమని డాక్టర్ లోకేష్ పేర్కొన్నారు.

**ఆర్మూర్‌లోనూ నిపుణుల సేవలు**

యశోద హాస్పిటల్స్‌లో అత్యాధునిక మౌలిక సదుపాయాలతో పాటు నిపుణులైన మల్టీడిసిప్లినరీ వైద్య బృందం అందుబాటులో ఉందని తెలిపారు. సంక్లిష్టమైన ఆర్థోపెడిక్ సమస్యలకు పరీక్షలు, చికిత్స, శస్త్రచికిత్స అనంతర సంరక్షణను సమగ్రంగా అందిస్తున్నట్లు పేర్కొన్నారు.

హైదరాబాద్‌కు మాత్రమే సేవలను పరిమితం చేయకుండా ఉమ్మడి ప్రాంతాల ప్రజలకు కూడా నిపుణుల వైద్య సలహాలు అందించాలనే ఉద్దేశంతో డాక్టర్ లోకేష్ కుమార్ గుప్తా ప్రతి నెల మొదటి మంగళవారం ఆర్మూర్‌లోని లక్ష్మీ నారాయణ ఫిజియోథెరపీ క్లినిక్‌ను సందర్శించనున్నారు. కీళ్ల సమస్యలు, తీవ్రమైన గాయాలు, లిగమెంట్ సమస్యలు, జాయింట్ రీప్లేస్‌మెంట్ అవసరమున్న వారికి అక్కడ నిపుణుల కన్సల్టేషన్ అందించనున్నారు.

**నాలుగు ఆసుపత్రుల్లో 4,000 బెడ్ల సామర్థ్యం**

యశోద గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ గత మూడు దశాబ్దాలుగా వివిధ వైద్య అవసరాలకు అనుగుణంగా నాణ్యమైన ఆరోగ్య సేవలను అందిస్తోంది. హైదరాబాద్‌లో సోమాజిగూడ, సికింద్రాబాద్, మలక్‌పేట్, హైటెక్ సిటీలలో నాలుగు స్వతంత్ర ఆసుపత్రులు ఉండగా, మొత్తం 4,000 బెడ్ల సామర్థ్యంతో వైద్య సేవలను అందిస్తోంది.

అత్యాధునిక సాంకేతికత, మినిమల్లీ ఇన్వేసివ్ చికిత్సా విధానాలను ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తూ, ఆధునిక వైద్య సేవలను మరింత విస్తరిస్తున్నట్లు యశోద హాస్పిటల్స్ ప్రతినిధులు తెలిపారు.

# సెప్టెంబర్ 4న మద్దూర్ మండలంలో పర్యటించనున్న సీఎం రేవంత్ రెడ్డి

### సీఎం రేవంత్ రెడ్డి పర్యటనకు బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించిన..జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్



**నారాయణపేట అక్షిత బ్యూరో:** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి సెప్టెంబర్ 04వ తేదీన మద్దూర్ మండలంలో పర్యటించి వివిధ అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించనున్న నేపథ్యంలో జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ మద్దూర్ మండలంలో ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ముఖ్యమంత్రి హెలికాప్టర్ ద్వారా చేరుకునే హెలిప్యాడ్ స్థలం,గురుకుల కళాశాల పాఠశాల,డిగ్రీ కళాశాల వద్ద ఏర్పాటు చేయనున్న బందోబస్తు,భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. అలాగే ముఖ్యమంత్రి ప్రయాణించే రూట్ బందోబస్తు ఏర్పాట్లను కూడా ఎస్పీ సమీక్షించారు. హెలిప్యాడ్ నుంచి కార్యక్రమ ప్రదేశాల వరకు వాహనాల రాకపోకలు,ట్రాఫిక్ నియంత్రణ,పార్కింగ్,వీవీఐపీ రూట్ తదితర అంశాలపై అధికారులతో చర్చించారు. ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించి పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు,సమన్వయంతో కూడిన బందోబస్తు,ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపట్టాలని డీఎస్పీ మహేష్,సీఐ సైదులు,మద్దూర్ ఎస్ఐ విజయ్ కుమార్‌లకు ఎస్పీ సూచించారు. సంబంధిత అధికారులు క్షేత్ర స్థాయిలో నిరంతరం పర్యవేక్షిస్తూ ఏర్పాట్లను పూర్తి చేయాలని ఆదేశించారు.

# పూనెం సరోజకు అభినందనల వెల్లువ



**భద్రాద్రి కొత్తగూడెం, అక్షిత బ్యూరో:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మహిళా కాంగ్రెస్ కమిటీ జిల్లా కార్యదర్శిగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన రేణుక అక్షర మహిళా మండలి అధ్యక్షురాలు పూనెం సరోజను ఘనంగా సన్మానించారు. జిల్లా కాంగ్రెస్ నాయకులు గురిజాల గోపి ఆశీస్సులతో, స్థానిక రేణుక చౌదరి క్యాంపు కార్యాలయంలో రేణుక అక్షర మహిళా మండలి ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా మహిళా కాంగ్రెస్ కమిటీ కార్యదర్శిగా పూనెం సరోజ నియామకం కావడం పట్ల నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు. మహిళల సమస్యల పరిష్కారానికి కృషి చేయడంతో పాటు, మహిళలను కాంగ్రెస్ పార్టీ వైపు మరింతగా సమీకరించి పార్టీ బలోపేతానికి ఆమె కృషి చేయాలని ఆకాంక్షించారు. నూతన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తూ విజయవంతంగా రాణించాలని శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రేణుక అక్షర మహిళా మండలి సభ్యులు, పార్టీ సీనియర్ నాయకురాలు ఎండీ షబానా, కోరి శ్యామల, కన్నాపురం వసంత, రెడ్డిబోయిన రేణుక, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నేషనల్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు బోగినేని వరలక్ష్మి, పార్టీ సీనియర్ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొని పూనెం సరోజను సన్మానించి అభినందనలు తెలిపారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఏ శ్రీనివాసులు



**మహబూబ్ నగర్, అక్షిత న్యూస్:** జిల్లా వైద్యారోగ్య శాఖాధికారి డా. ఏ. శ్రీనివాసులు ప్రతి నెల మొదటి మంగళ వారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం స్థాయిలో నిర్వహించే ఆశ డే కార్యక్రమంప్రాథమిక ఆరోగ్య కేంద్రం నవాబ్ పేట ను సందర్శించి సమీక్షించారు. ఈ నెలలో అవగాహన అంశం:చిన్న పిల్లలకు వ్యాధినిరోధక టీకాలు. ఈ అంశము పై డా. ఏ. శ్రీనివాసులు మాట్లాడుతూ చిన్నపిల్లలో ప్రణాంతక వ్యాధుల నివారణ, దీని ద్వారా శిశు మరణాలను తగ్గించి ఆరోగ్య కరమైన బాల్యమును అందించుటకు పిల్లలకు పుట్టినప్పటి నుంచి 16సం వత్సరాల వరకు నిర్దేశించిన సమయాలలో టీకాలు వంద శాతం ఇవ్వాలని ఆదేశించారు. అనారోగ్యకరమైన ఆహారపు అలవాట్లు, శారీరక శ్రమ లేకపోవడం, పొగాకు, డ్రగ్స్ మొదలగు వ్యసనాలవలన అధిక రక్త పోటు, మధుమేహం, ఓరల్ క్యాన్సర్, బ్రెస్ట్ క్యాన్సర్, సర్వాయికల్ క్యాన్సర్ లు 30సం. ల పై బడిన వారికి ఎక్కువగా వస్తున్నాయి కావున ముందుగానే పరీక్షించి, చికిత్సపొందేవిధంగా అందరు కలిసి పనిచేయాలని ఆదేశించారు. సీజనల్ వ్యాధులనివారణకై పరిసరాల పరిశుభ్రత పై ప్రజలకు అవగాహన కల్పించాలని ఆదేశించారు. అంతకు ముందు ప్రాథమిక ఆరోగ్య కేంద్రములోని ల్యాబ్ ను, ఫార్మసీని, వాక్సిన్ నిల్వలను, రికార్డులను పరిశీలించారు ప్రాథమిక ఆరోగ్య కేంద్రములో సాధారణ ప్రసవాలు పెంచాలని వైద్యాధికారులను, సిబ్బందిని ఆదేశించారు. కార్యక్రమం లో స్థానిక వైద్యాధికారి డా. శ్రావణ్ కుమార్,హెల్త్ ఎడ్యుకేటర్లు హన్మంతు, నర్సింహా డీపీవో సీతారామ్ గౌడ్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.






## పేద ప్రజలకు స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

### ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి



**జడ్చర్ల, అక్షిత న్యూస్:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలకు అందిస్తున్న స్మార్ట్ రేషన్ కార్డులను నేడు మిడ్జిల్ మండలంలోని దోనూర్ గ్రామంలో జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుధ్ రెడ్డి లబ్ధిదారులకు పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా అర్హులైన కుటుంబాలకు నాణ్యమైన రేషన్‌తో పాటు ప్రభుత్వం అందించే పలు సంక్షేమ పథకాల ప్రయోజనాలు సులభంగా అందే అవకాశం ఉంటుందని తెలిపారు. పేద, మధ్యతరగతి కుటుంబాల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ ప్రభుత్వం ముందుకు సాగుతోందని ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి పేర్కొన్నారు.

## నేలకొండపల్లిలో నూతన ఉప తపాలా కార్యాలయం ప్రారంభం

### ప్రారంభించిన ఉమ్మడి ఖమ్మం జిల్లా తపాలా కార్యాలయాల సూపరింటెండెంట్ వి వీరభద్ర స్వామి



**ఖమ్మం /అక్షిత బ్యూరో :** నేలకొండపల్లి సబ్ పోస్ట్‌మాస్టర్ జీ కృష్ణయ్య అధ్యక్షతన నేలకొండపల్లి లో సిపిఎం పార్టీ ఆఫీస్ వెనుక సింగారెడ్డి పాలెం స్కూల్ పక్క సందులో నూతన ఉప తపాలా కార్యాలయ ప్రారంభోత్సవం డాక్ కమ్యూనిటీ డెవలప్మెంట్ ప్రోగ్రామ్స్ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ముఖ్య అతిథిగా విచ్చేసిన ఉమ్మడి ఖమ్మం జిల్లా తపాలా కార్యాలయాల సూపరింటెండెంట్ వి . వీరభద్ర స్వామి నూతన ఉప తపాలా కార్యాలయాన్ని ప్రారంభించారు.ప్రత్యేక అతిథిగా పి శ్రీనివాస్ ఇన్స్పెక్టర్ పోస్ట్ ఖమ్మం సౌత్ సబ్ డివిజన్ పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి నేలకొండపల్లి సర్పంచ్ శీలం వెంకట లక్ష్మి మార్కెట్ చైర్మన్ వెన్నుపూసల సీతారాములు ఐపిపిబి మేనేజర్ రాజేష్ హాజరయ్యారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథులు ఇతర ప్రముఖులు తమ సందేశాల్లో తపాలా శాఖ అందిస్తున్న వివిధ సేవలు పొదుపు పథకాలు బీమాఐపిపిబి సేవల ఉపయోగం గురించి ప్రజలకు వివరించి వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.డిసిడిపి కార్యక్రమంలో భాగంగా ప్రజలకు తపాలా శాఖ అందిస్తున్న వివిధ ప్రజా ప్రయోజనకరమైన సేవలపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో మెయిల్ ఓవర్సీర్స్ ఎం లక్ష్మణ్ పి నాగేశ్వరరావు పరిధిలోని బీపీఎం లు ఏబీపీఎం లు అలాగే కార్యాలయ సిబ్బంది పోస్టల్ అసిస్టెంట్ కనకాచారి పోస్ట్‌మాన్ ఉపేందర్ రెడ్డి పాల్గొని కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించారు.నూతన ఉప తపాలా కార్యాలయం ద్వారా నేలకొండపల్లి మరియు పరిసర ప్రాంతాల ప్రజలకు మరింత మెరుగైన తపాలా సేవలు అందుబాటులోకి రానున్నాయి.

# ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల క్షేత్రస్థాయి పరిశీలన

### పారదర్శకంగా పరిశీలన పూర్తి చేయాలి

### అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు)



**జగిత్యాల అక్షితబ్యూరో:** జగిత్యాల మండలం మోతె గ్రామంలో ఎల్ఆర్ఎస్ (లేఅవుట్ రెగ్యులరైజేషన్ స్కీమ్) కింద వచ్చిన దరఖాస్తులను అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి.రాజగౌడ్ మంగళవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు.

మోతె గ్రామంలో ఎల్ఆర్ఎస్‌కు సంబంధించి అందిన దరఖాస్తుల్లో పేర్కొన్న వివరాలను సంబంధిత స్థలాల్లో పరిశీలించారు. దరఖాస్తుదారులు సమర్పించిన వివరాలు, స్థల పరిస్థితి, లేఅవుట్‌కు సంబంధించిన అంశాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిశీలనను ప్రభుత్వ మార్గదర్శకాలు, నిబంధనలకు అనుగుణంగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ అధికారులకు సూచించారు. క్షేత్రస్థాయి పరిశీలనలో వాస్తవ పరిస్థితులను పూర్తిగా నమోదు చేసి, అర్హత కలిగిన దరఖాస్తుల పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

దరఖాస్తుల పరిశీలనలో పారదర్శకతకు ప్రాధాన్యత ఇవ్వాలని, ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు. సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పని చేస్తూ ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల ప్రక్రియను నిర్ణీత గడువులో పూర్తి చేయాలని ఆదేశించారు.

ఈ సందర్భంగా ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పురోగతి, క్షేత్రస్థాయి పరిశీలనకు సంబంధించిన వివరాలను టీపీఓ శ్రీనివాస్, ఎంపీఓ వాసవి తదితర అధికారులను అడిగి తెలుసుకున్నారు.

ఈ కార్యక్రమంలో టీపీఓ, ఎంపీఓ, సంబంధిత అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి నేతల అక్రమ అరెస్టులకు నిరసనగా రామన్నపేట పట్టణకేంద్రంలో కాంగ్రెస్ దిష్టిబొమ్మ దహనం




**రామన్నపేట అక్షిత ప్రతినిధి:** నల్గొండ జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి ఇంటిపై కాంగ్రెస్ పార్టీకి చెందిన నేతలు దాడి చేశారని ఆరోపిస్తూ, ఈరోజు నల్గొండలో ప్రజాస్వామ్యబద్ధంగా నిరసన తెలిపేందుకు వెళ్లిన రామన్నపేట మండల బీజేపీ అధ్యక్షుడు బండ మధుకర్ రెడ్డి, స్టేట్ కౌన్సిల్ మెంబర్ వనం అంజయ్యలను పోలీసులు అక్రమంగా అరెస్టు చేసి నల్గొండ టూ టౌన్ పోలీస్ స్టేషన్‌కు తరలించడాన్ని నిరసిస్తూ రామన్నపేట సుభాష్ సెంటర్‌లో బీజేపీ నాయకులు కాంగ్రెస్ పార్టీ దిష్టిబొమ్మను దహనం చేశారు.

ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నకిరేకంటి మొగులయ్య మాట్లాడుతూ.. బీజేపీ నాయకులను అక్రమంగా అరెస్టు చేయడం కాంగ్రెస్ పార్టీకి సిగ్గుచేటైన చర్య అని విమర్శించారు. ప్రజా సమస్యలపై పోరాడుతున్న బీజేపీని ప్రజాక్షేత్రంలో ఎదుర్కోలేక కాంగ్రెస్ పార్టీ ఇలాంటి పిరికిపంద చర్యలకు పాల్పడుతోందని ఆరోపించారు.

బీజేపీ నాయకులను అరెస్టు చేయడం కాదని, ప్రజల సమస్యలను పరిష్కరించాలని ఆయన అన్నారు. విద్యార్థులకు పెండింగ్‌లో ఉన్న రూ.15 వేల కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. అధికారంలోకి రావడానికి కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేర్చే వరకు బీజేపీ ప్రజాక్షేత్రంలో ఉంటూ నిరంతరం పోరాటాలు కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. అక్రమ అరెస్టులతో బీజేపీ నాయకులు, కార్యకర్తలను భయపెట్టాలని చూస్తే మరింత ఉత్సాహంతో ప్రజాక్షేత్రంలో పోరాటం చేస్తామని అన్నారు. రానున్న రోజుల్లో ప్రజలే కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెబుతారని పేర్కొన్నారు. అరెస్టు చేసిన బీజేపీ నాయకులు, కార్యకర్తలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు కట్ట యాదయ్య, బీజేపీ ప్రధాన కార్యదర్శి జంగిలి సత్యనారాయణ, కార్యదర్శి బాత్క నరేష్, సీనియర్ నాయకులు జల్ల లక్ష్మీనారాయణ, రాపోలు స్వామి, దోగుపర్తి సుభాష్, అప్పం లక్ష్మీనరసయ్య, మచ్చ మహేష్, పిందం శీను, ఏనుతల సురేష్, బాత్క సైదులు, వావిళ్ల సంతోష్, అప్పం తిరుమలయ్య, సింగనపోయిన శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

## బాధిత మహిళను ఆదుకోవాలి



**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి:** మిర్యాలగూడ మండలం అవంతీపురం గ్రామంలోని మిషన్ భగీరథ ప్లాంట్‌లో పనిచేస్తున్న అలగడప గ్రామానికి చెందిన వనంఅచ్చమ్మ (54) ప్రమాదానికి గురై తీవ్రంగా గాయపడింది. గత 8 సంవత్సరాలుగా ప్లాంట్‌లో స్వీపర్‌గా పనిచేస్తున్న ఆమె ప్లాంట్‌లోని రెలింగ్ ఊడిపోవడంతో మొదటి అంతస్తు నుంచి కిందపడినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

ప్రమాదంలో ఆమె వెన్నుపూసకు బలమైన గాయం కావడంతో డాక్టర్ సర్జరీ అనంతరం ఆమె లేవలేదని తెలిపారు మంచానికే పరిమితమై ఆమె చికిత్స పొందుతోందన్నారు. రోజువారీ పనులు చేసుకోలేని పరిస్థితి ఏర్పడటంతో కుటుంబంపై ఆర్థిక భారం పెరిగిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. మందులు, వైద్యం, పోషణకు ఖర్చులు భరించడం కష్టంగా మారిందన్నారు.

ప్లాంట్‌లో భద్రతా లోపాల కారణంగానే ప్రమాదం జరిగిందని కుటుంబ సభ్యులు ఆరోపించారు. బాధిత మహిళకు న్యాయం చేయడంతో పాటు వైద్య ఖర్చులు, తగిన ఆర్థిక సహాయం అందించాలని డిమాండ్ చేస్తూ ఆందోళన చేపట్టారు. సంబంధిత అధికారులు స్పందించి బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని కోరారు.

## మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి



**చేర్యాల అక్షిత ప్రతినిధి:** చేర్యాల మండలం లోని ఆకునూరు గ్రామ మాజీ ఎంపీటీసీ స్వర్గీయ కరెడ్ల రామ్ రెడ్డి సతీమణి ప్రమీల ఇటీవల మరణించినందున, జనగామ నియోజకవర్గ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి మంగళవారం ఆకునూరు గ్రామానికి చేరుకొని ఆమె చిత్రపటానికి పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించి, వారి కుమారుడు కరెడ్ల రాజేశ్వర్ రెడ్డిని పరామర్శించి, వారి కుటుంబానికి మనో ధైర్యం తెలిపారు. కొమ్మూరి వెంట ఉన్న వారిలో గ్రామ సర్పంచ్ కొమ్ము రవి, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆకుల రాజు గౌడ్, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి అంది నానిబాబు, మాజీ సర్పంచులు కరెడ్ల కౌసల్య మాధవ రెడ్డి, వెలగల లావణ్య రఘువీర్, మాజీ ఎంపిటిసి లు తాటికొండ వేణుగోపాల్,పల్లె కనకయ్య, తదితర నాయకులు ఉన్నారు.